తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక


# తరంగాలు


Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

25 జనవరి 2025

సంపుటి : 214


సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

- ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం
- జన్మతః పౌరసత్వం రద్దును అడ్డుకున్న కోర్టు

వాషింగ్టన్,
అమెరికా అధ్యక్షుడిగా ఇటీవలే ప్రమాణం స్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ నిర్ణయానికి తొలిదెబ్బ తగిలింది. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా వచ్చే పౌరసత్వ హక్కును ట్రంప్ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికాలో సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం -మిగతా 2 లో




## తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి






### తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక

- మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సీఎం రేవంత్ విజ్ఞప్తి

హైదరాబాద్,తరంగాలు
ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో -మిగతా 2 లో



## తెలంగాణ లో ముగిసిన గ్రామ సభలు

- నాలుగు పథకాల ప్రారంభానికి సిద్ధం
- రైతుభరోసాకు నిధులు సమీకరణ

హైదరాబాద్,తరంగాలు
రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గత నాలుగు రోజులుగా జరిగిన గ్రామ/ వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు -మిగతా 2 లో



## దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

- తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం
- కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి
- అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి

కరీంనగర్,తరంగాలు
ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను -మిగతా 2 లో



## బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

- హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,
ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బ్జడెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను నార్త్ బ్లాక్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. -మిగతా 2 లో

## పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమి లేదు

- అప్పులకుప్పకు వడ్డీలు కట్టలేక పోతున్నాం
- దావోస్‌లో తెలంగాణకు భారీగా పెట్టుబడులు
- పటాన్‌చెరు కాంగ్రెస్ వ్యవహారంపై విచారణ
- మిడియా సమావేశంలో పిసీసీ చీఫ్ మహేశ్ కుమార్





హైదరాబాద్,
భారాస గత పదేళ్లలో రాష్ట్రాకి చేసిందేమీ లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులూ పెద్దగా ఏమీ లేవని చెప్పారు. ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన -మిగతా 2 లో



## మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా ?

- గోదావరి జలాలు తరలిస్తుంటే ఏం చేస్తున్నారు
- బాబుకు రేవంత్ గురు దక్షిణ చెల్లిస్తున్నారా
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,తరంగాలు
మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా... అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ -మిగతా 2 లో

## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కేటీఆర్



రాజన్న సిరిసిల్ల,తరంగాలు
కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

(మొదటి తరువాయి)

ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు

# దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

(మొదటి తరువాయి)

ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. . విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ శు క్రవారం శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న ఖట్టర్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. కరీంనగర్ లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

# పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమి లేదు

(మొదటి తరువాయి)

మాట్లాడారు. 'దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే పెట్టుబడిదారులకు నమ్మకం కుదిరింది. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకొచ్చాయి. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడం.. ఆచరణ సాధ్యంకాని హామీలివ్వడమే భారాస పని. గత ప్రభుత్వ పాలనతో నెలకు రూ.ఆరున్నర వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. మంచి పనులు జరుగుతున్నప్పుడు ప్రశంసించడం నేర్చుకోండి. తాజాగా రాష్ట్రానికి రానున్న పెట్టుబడులతో 50వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముంది' అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పెట్టుబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా ' అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు.

## బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

(మొదటి తరువాయి)

ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ తయారీ పక్రియలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హల్వాను నిర్మలా సీతరామన్ స్వయంగా పంచిపెట్టారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఉన్నతాధికారులు తుహిన్‌కాంత్ పాండే, అజయ్ సేథ్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఓ వైపు జీడీపీ వృద్ధి మందగించిన వేళ (6.4 శాతం నమోదు కావొచ్చని అంచనా) 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆమె బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. ఈ సారి కూడా డిజిటల్ రూపంలోనే బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు. గడిచిన నాలుగు బడ్జెట్లుగా ఇదే పద్ధతిని అనురిస్తున్నారు. బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది - పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే దాదాపు మరో వారం రోజుల పాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బ్జడెట్లోని ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

(మొదటి తరువాయి)

ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు.

## ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

(మొదటి తరువాయి)

తీసుకుంది. ఆ రద్దు ఆదేశాలను న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఆ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే ట్రంప్ పలు కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పారిస్ ఒప్పందంతో పాటు డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగడం, ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి నుంచి పని విధానాన్ని రద్దు చేయడం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, వలస వచ్చిన వారి పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వ రద్దు నిర్ణయం ఉన్నాయి. దీంతో ట్రంప్ నిర్ణయంపై డెమొక్రాట్‌ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఓరేగాన్ రాష్ట్రాలు కోర్టును సియాటిల్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించాయి. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ ప్రకారం.. పౌరసత్వ చట్టం నిబంధనలకు ట్రంప్ ఆదేశాలు వ్యతిరేకమని వాదించాయి. అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని న్యాయవాదులు వాదించారు. దీంతో సియాటిల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ జాన్ కాఫ్నర్.. జన్మతః పౌరసత్వ రద్దు కార్యనిర్వాహక ఆదేశాలను తాత్కాలికంగా నిలుపుదల వేస్తూ తీర్పు ఇచ్చారు. ఇక పౌరసత్వ రద్దుకు సంబంధించి ఇప్పటికే 22 రాష్ట్రాలు, పలు పౌరసంఘాలు కోర్టుల్లో పలు దావాలు వేశాయి.

## తెలంగాణ లో ముగిసిన గ్రామ సభలు

(మొదటి తరువాయి)

రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు 3,487 మొత్తం 16,348 నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఇకపోతే రైతు భరోసా లెక్క తేలింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు 1.49 కోట్ల ఎకరాలు ఉన్నట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీటికి సీజన్?కు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు మొత్తం రూ.8,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు రెడీ చేసుకున్నది. ఇప్పటికే రూ.10 వేల కోట్ల మేర సేకరించింది. ఇందులో రైతు భరోసాకు అవసరమైన రూ.8,900 కోట్లు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ త్వరలోనే ఉత్తర్వులు ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ఏకకాలంలో కాకుండా ఎప్పటిలాగే విడతల వారీగా రైతు భరోసాను ప్రభుత్వం జమ చేయనుంది. ఎకరాకు రూ.6 వేల చొప్పున కోటి 49 లక్షల ఎకరాలకు ఇస్తే రూ.8,900 కోట్లు అవుతున్నది. గతంతో పోలిస్తే ఇది దాదాపు రూ.1,500 కోట్లు ఎక్కువ. ఏయే గ్రామాల్లో సాగుకు యోగ్యంకాని భూముల డిజిటల్ బ్లాకింగ్ పూర్తయిందో, ఆ గ్రామాల్లో ఎకరా వరకు భూములున్న రైతులకు ఈ నెల 26న పెట్టుబడి సాయం అందనుంది. ఇలా విడతల వారీగా పూర్తి స్థాయిలో నిధులను 15 రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. అయితే టీజీబీలో ఏపీజీవీబీ విలీనం నేపథ్యంలో ఆయా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు పెట్టుబడి సాయం జమ చేస్తే టెక్నికల్?సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఒకవేళ ఈ నెల 25 కల్లా ఆ బ్యాంకు నుంచి క్లారిటీ వస్తే ఆ మరుసటి రోజు యథావిధిగా నిధులు జమ చేస్తామని, లేదంటే ఆ ఖాతాదారులకు తర్వాత జమ చేస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రాళ్లు, రప్పలు, కొండలు, వెంచర్లు, హైవేలు, ఇరిగేషన్, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం తీసుకున్న భూముల లెక్క తేల్చారు. ఇలాంటివి 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నట్టు గుర్తించారు. గ్రామ సభలు నిర్వహించి, ఆ భూముల సర్వే నెంబర్లను ఆన్‌లైన్?లో బ్లాక్‌చేస్తున్నారు.

## మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా ?

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు సీఎం రేవంత్ రెడ్డి. నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టులకు అనుమతుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బనకచర్లకు నిధుల కోసం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది. చంద్రబాబు నవంబర్‌లో లేఖ రాస్తే సీఎం రేవంత్ ఏం చేశారు..? బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు..? బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుంది. బనకచర్లపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు.

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..




-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం..
-లిస్టులో పేర్లు రాలేదని ఆందోళన చెందవద్దు..
-దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది..
-అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చు..
-గత పదేళ్లలో నియోజకవర్గంలో విచ్చలవిడిగా అవినీతి జరిగింది..
-దళిత బంధు తోపాటు అనేక పథకాలు అమ్ముకుని ప్రజల దగ్గర నుండి డబ్బులు దండుకున్నారు..
-ప్రజలు ఆశించిన విధంగా నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తా..
-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

**కేసముద్రం,జనవరి 24, (తరంగాలు)**
కేసముద్రం మండలం, బేరువాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ నెల జనవరి 26 నుండి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా కింద రైతుకు పెట్టుబడి సాయం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లిస్టులో పేర్లు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని,దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఈ పథకాలు అమలు జరుగుతుందని, నిరుపేదలపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటునే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు.కావాలనే కొంతమంది ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మొద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,దన్నసరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ కమిటీ అధ్యక్షులు, అధికారులు, ఎంపీడీఓ క్రాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డప్పుతో దరువేస్తూ... కదం తొక్కుదాం...

-మన హక్కుల సాధనకై గొంతు ఎత్తుదాం...
-లక్ష డప్పుల సౌండ్ పాలకుల గుండెల్లో రీసౌండ్ మోగాలి...
-మాదిగ జర్నలిస్ట్ లారా వేలాదిగా తరలి రాండి
-జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్



**సూర్యాపేటజిల్లాబ్యూరో,జనవరి 24, తరంగాలు**
లక్ష డప్పులు చేసే సౌండ్ రిజర్వేషన్ కై మాట ఇచ్చి తప్పుతున్న పాలకుల గుండెల్లో రిసౌండ్ లు మోగాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ అధ్యక్షులు దాస్ మాతంగి పేర్కొన్నారు.లక్ష డప్పులు వేల గొంతులు వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు వేల గొంతులు విజయవంతానికి ప్రతి మాదిగ జర్నలిస్టు హైదరాబాద్ కు తరలిరావాలని కోరుతూ శుక్రవారం కోదాడ లో ఎమ్మెస్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అధ్యక్షతన జరిగిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..లక్షల డప్పులతో చాటింపు లక్ష డప్పులు - వెయ్యి గొంతుల సభను విజయవంతం చేద్దాం లక్ష డప్పులు - వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయాలని వర్గీకరణ అమలు కొరకు జరుగుతున్న ఈ సమరంలో లక్షల డప్పులతో అక్షర దండు కదలి వచ్చి ఫిబ్రవరి 7 వ తేదీన హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై జరుగు సభను విజయవంతం చేయడానికై తరలి రావాలని పిలుపు నిచ్చారు. మాదిగలతో కలిసి డప్పు కొట్టి మరీ చెప్తున్నా వర్గీకరణ అమలుకై జరిగే ప్రజాపోరుకు మా సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఇంచార్జ్ లక్ష్మణ్,mwju రాష్ట్ర కన్వీనర్ అశోక్, ఎం జె ఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు రమేష్, జాతీయ నాయకులు అశోక్, నల్గొండ అధ్యక్షులు రవీందర్, బంక వెంకటరత్నం, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు,జిల్లా అధికారప్రతినిధి దేవపంగు బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, హుజుర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బయ్యారపు రవీందర్, సునీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో కూరగాయల సాగు రైతులకు లాభదాయకం

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 24 (తరంగాలు).**
వేసవిలో కూరగాయల సాగు- రైతులకు లాభదాయకమని ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శుక్రవారం నెల్లికుదురు మండలంలో రతీరాం తండా, బడి తండా, నెల్లికుదురు తదితర గ్రామాలలో సాగులో ఉన్న కూరగాయల తోటలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో రైతులు డిమాండ్ ఉన్న పంటలు, కూరగాయల సాగు, పూల సాగు తదితర వాటిని సాగుచేసి రైతులు నికర ఆదాయం పొందాలని, వేసవిలో కూరగాయల సాగు చేపట్టి రైతులు లాభం పొందాలని, మహబూబాబాద్ జిల్లాలో 2,537 ఎకరాలలో రైతులు కూరగాయల సాగు చేయుచున్నారన్నారు. ప్రస్తుత జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో వంగ, గోరు చిక్కుడు, బెండ, దోస, సొర మరియు ఆకుకూరలు, కొత్తిమీర, పుదీనా తదితర కూరగాయల సాగువలన లాభం కలుగుతుందని,




కూరగాయల సాగును ఆయిల్ పామ్ తోటలలో, పండ్ల తోటలలో అంతర పంటలుగా టమాట, మిర్చి, బీర, సొర, వంగ, గోరు చిక్కుడు, బెండ, ఆకుకూరలు, కొత్తిమీర, పుదీనా తదితర పంటలతో సాగు లాభదాయకంగా ఉంటుంది. అలాగే ఆధునిక పద్ధతులు అయిన ఎత్తైన మడులు, పందిరి పై సాగు, ట్రెల్లీస్ పద్ధతిలో, బిందు సేద్యం, మల్చింగ్ విధానం, సేంద్రియ పద్ధతులను పాటించడం వలన నాణ్యమైన దిగుబడులతో పాటు 30 నుంచి 40 శాతం ఉత్పత్తి అదనంగా పెరుగుతుందన్నారు. రైతులకు వర్మి కంపోస్ట్, వేప పిండి, కానుగ పిండి, వేప నూనే వాడకంతో పాటు పూర్తి సేంద్రియ పద్ధతుల్లో వంగ, టమాట, మిర్చి, బీర, బెండ, సొర తదితర పంటల సాగు విధానాన్ని, రైతులు సమీకృత వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతుల్లో చేపట్టాలని అన్నారు. రైతులందరు రైతు ఉత్పత్తి సమాఖ్యలుగా ఏర్పడి, పంట కాలనీలను ఏర్పరుచుకొని, కూరగాయల సాగు చేసి మన జిల్లాలో స్వయం సమృద్ధి సాదించాలని కోరారు.ఈ పరిశీలనలో రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీటి రోడ్డు పనులను ప్రారంభించిన సింగల్ విండో డైరెక్టర్ రవీందర్ రెడ్డి



**కేసముద్రం,జనవరి 24, (తరంగాలు)**
ధన్నసరి గ్రామంలో మల్లికార్జున స్వామి దేవస్థానం నుండి ధన్నసారి గ్రామం వరకు బీటి రోడ్డు పనులను సింగల్ విండో డైరెక్టర్ రవీందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బీటి రోడ్డు ప్రజలకు మరియు భక్తులకు చాలా ఉపయోగం అని,ప్రజలు చాలా సంతోషం ఆనందంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేసు వెంకటేశ్వర్లు,కొండ శ్రీనివాస్, సరికొండ ప్రశాంత్,నానాభాల అశోక్ ,కొండ వెంకన్న,శివ రాత్రి వెంకన్న, అనుమానగంటి రాజు ,ధరవాత్ శోభన్,కొర్ర భరత్ ,బుర్ర కుమారస్వామి, చింతకుంట్ల రవీందర్,పట్ల వెంకన్న ,పట్ల శ్రీను,కట్ట వెంకన్న పాల్గొన్నారు.

## సీసీ రోడ్లనిర్మాణ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**కేసముద్రం, జనవరి 24, (తరంగాలు)**
కేసముద్రం మండలం తిమ్మంపేట గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరై మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు.నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని,నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,డిసిసి ఉపాధ్యక్షులు,అంబటి మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బండారి వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకుబ్,ఉపాధ్యక్షులు సిలివేరి లింగయ్య,మాజీ ఎంపిటిసి ముంజల శ్రీనివాస్ ,బద్దుల తిరుపతి, ఎశబోయిన శ్రీనివాస్, గుండెపురి వెంకన్న, కాసోజు వెంకటాచారి ,మాదారపు పూలమ్మ ఈర్జాల మల్లికాంబ ,తొగరి తిరుపతిసిలువేరు,శివాజీ సిలివేరు గణేష్ కాసోజు విజయ్ ముంజల యాకన్న ఈర్జల ధర్మయ్య ఎశబోయిాన సంపత్ తొగరి నవీన్ దేశబోయిన అనిల్ తొగరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## 27 నుండి తెలంగాణ డిస్ట్రిక్ట్ టి20 టోర్నీ


-టి డి సి ఏ జట్టు ప్రెసిడెంట్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి


-వరంగల్ జిల్లా కన్వీనర్ పాయిరాల శరత్ యాదవ్,

**కేసముద్రం, జనవరి 24, (తరంగాలు)**
తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) ఈనెల 27 నుండి అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది ఈ టోర్నమెంట్లో హైదరాబాద్ మినహా ఉమ్మడి 9 జిల్లాల జట్లు టిడిసిఏ జట్టు పోటీ పడుతాయి ఈ టోర్నీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మార్చ్ లో హైదరాబాద్ కు రానున్న అమెరికా క్రికెట్ అకాడమీ జట్టుతో ఆడిస్తామని టీడీసీఏ ప్రెసిడెంట్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి మాజీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ తెలిపారు ఈ కార్యక్రమంలో వారితోపాటు వరంగల్ జిల్లా కన్వీనర్ పాయిరాల శరత్ యాదవ్ యుగంధర్, విక్రమ్, శ్రీ పాల్, మహేందర్, పవన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## వద్దిరాజు రవిచంద్ర జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్



**కేసముద్రం, జనవరి 24, ( తరంగాలు)**
హైదరాబాద్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర (రవన్న)కి హైదరాబాద్ వారి స్వగృహానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి & బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్ ముదిరాజ్, ప్రజా జీవితంలో నీ బద్ధత తో ఉండే నాయకుడికి ఆయన మరిన్ని మైలు రాళ్లు దాటాలని ఆయన ఆకాంక్షించారు ప్రజల మనిషిగా సమాజ శ్రేయోభిలాషిగా జనయితాన్ని కోరుకునే వద్దిరాజు రవిచంద్ర నిండు నూరేళ్లు ఆరోగ్యం గా ఆనందలతో వర్ధిల్లాలని నీలం దుర్గేష్ ఆకాంక్షించారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ

**-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..**




**మహబూబాబాద్ బ్యూరో జనవరి 24 (తరంగాలు)** పట్టణ కేంద్రంలో పాత కురవి గేట్ ప్రాంగణంలో బహుజన చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఏర్పాటు భూమి పూజ చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడల జాతిపిత గౌడ జాతి ముద్దుబిడ్డ గౌడ కులస్తులకు గౌడ జాతి హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం అహర్ని శలు కృషి చేసిన మహా గొప్ప నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.. మహబూబాద్ జిల్లా గౌడ సంఘం నాయకులు జేరిపోతుల వెంకన్న గౌడ్ బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్ ముత్యం వెంకన్న గౌడ్ చిత్తలూరు శీనువాస్ గౌడ్ గునగంటి కమలాకర్ గౌడ్ బండి ఇందిరా వెంకన్న గౌడ్ గుదే వీరన్న గౌడ్ పెద్ది వెంకన్న గౌడ్ మంద విక్రమ్ గౌడ్ గండు కార్తీక్ గౌడ్ సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# యన్ ఆర్ జి ఎస్ నిధులతో సి సి రోడ్డు నిర్మాణం



**మఠంపల్లి, జనవరి 24,తరంగాలు**

తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామానికి యన్ ఆర్ జి ఎస్ నీధుల ద్వారా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగినది వాటితో అంగన్వాడి సెంటర్ నుండి కోనేటి శ్రీను ఇంటి వరకు శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణం జరుగుతున్నది దానిని పర్యవేక్షించిన హుజూర్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు,యాతవాకిళ్ళ,కుక్కల చిన్న సైదులు, కోనేటి శ్రీను, కడప శ్రీరాములు, కడప బాల యేసు,పాతకోట గోపి, కుక్కల సురేష్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకి ట్రోఫీ నీ అందజేసిన ఎమ్మెల్యే కడియం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య




**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 24 (తరంగాలు):** మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బజ్జూరి అశోక్ జ్ఞాపకార్థం వారి కుమారుదు బజ్జూరి మణికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిధి గా శాసనసభ్యులు కడియం శ్రీహరితో కలిసి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పాల్గొని విజేత గా నిలిచిన జఫర్గడ్ టీమ్ కి 15000 రూపాయలు నగదు ట్రోఫీనీ బహూకరించారు. కోనాయిచలం రన్నర్ కు 10000 వేల రూపాయల నగదు ట్రోఫీనీ బహూకరించారు .ఈకార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ తీగల కరుణాకరావు, మాజీ జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్ మాజీ మార్కెట్ చైర్మన్ అన్న బోయిన,బిక్షపతి గుజ్జరి రాజు, జిల్లా నాయకులు రాజేష్ నాయక్, కుళ్ళ మోహన్ రావు, నర్సింగం,మారపల్లి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు మాజీ ఎంపిటిసి లో మాజీ సర్పంచులు మాజీ మార్కెట్ డైరెక్టర్లు మాజీ గ్రామపతి అధ్యక్షులు మండల అధ్యక్షులు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు ....

# వ్యవసాయ మార్కెట్లో మిర్చి కొనుగోలు.. సద్ది మూట ప్రారంభం




**-వ్యవసాయ మార్కెట్ లో మిర్చి కొనుగోలు,సద్ది మూట కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే, మార్కెట్ చైర్మన్...**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 24 (తరంగాలు)** మహబూబాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం మిర్చి కొనుగోలు,సద్ది మూట కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పాల్గొని మిర్చి కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సద్ది మూట పేరుతో రైతులకు ఐదు రూపాయలకే భోజనాన్ని కేంద్రాన్ని ప్రారంభించినారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతులు పండించే పంటలు వ్యవసాయ మార్కెట్ నందు అమ్ముకొని రైతులు లాభపడాలని కోరినారు బయట దళారులకు నమ్మి సరుకులు అమ్మినచో వారు దగా చేస్తారని రైతులు నష్టపోతారని బయట దళారులను ఆచరించినచో బస్తాకు వివిధ రకాల దోపిడీలకు గురవుతారని అదేవిధంగా సరుకులో తూకము తక్కువకు చేసి ఇచ్చే డబ్బుల్లో కమీషన్ రూపాన డబ్బులు తీసుకుంటారని ఇలాంటి బయట నడవకుండా మార్కెట్ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు మేలు చేయాలని కోరినారు.రైతులు మార్కెట్ కు సరుకులు ధాన్యము మిర్చి పత్తి వివిధ రకాల అపరాలు రైతులు సరుకుల్ని ఎండబెట్టి కొని మార్కెట్లో అమ్మిన యెడల రైతుకు మద్దతు ధర లభిస్తుందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంటా పెట్టుకుని వెళ్ళవచ్చని అదేవిధంగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం కింద సద్ది మూట పేరుతో ఐదు రూపాయలకే భోజన సదుపాయం కల్పించిందని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మదన గోపాల్, ఆవుల కందయ్య, బాదావత్ బిక్కు నాయక్,బండి శైలజ, భట్టు నరసయ్య, సాధనాల వెంకటేశ్వర్లు, తేజావత్ వెంకన్న, దేశెట్టి మల్లయ్య, సయ్యద్ ఖాసిం,సంపంగి సులోచన బానోత్ రాములు, వేమిశెట్టి యాకాంబరం, జంగాల నరసింహారావు, కే.వెంకటేశ్వర్లు ,యం.లక్ష్మీనారాయణ, జి.వెంకటరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి




**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-జాతీయ బాలికల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 24(తరంగాలు) ఖమ్మం :**

బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ లో బేటీ పడావో బేటి బచావో పోస్టర్లను ఆవిష్కరించారు. బేటీ బచావో బేటీ పడావో కు మద్దతుగా నిర్వహిస్తున్న క్యాంపెయిన్ ఫ్లెక్సీ పై సంతకం చేశారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొణిజెర్ల మండలం తనికెళ్ళ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు కలెక్టరేట్ కు వచ్చి కలెక్టర్ ను కలిసి, ముచ్చటించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ చూడాలని ఆశించిన విద్యార్థినుల కోరిక మేరకు కలెక్టర్ తన చాంబర్ ను చూపించారు. చాంబర్ లో కలెక్టర్లుగా పనిచేసిన వారి జాబితా చూపించి,ఖమ్మం జిల్లాలో అనేక మంది గొప్ప అధికారులు కలెక్టర్లుగా పని చేశారని,ఆర్బిఐ గవర్నర్ గా పని చేసిన సుబ్బారావు సైతం గతంలో జిల్లాలో సేవలు అందించారని తెలిపారు. కలెక్టరేట్ లో సుమారు 62 శాఖలు విధులు నిర్వహిస్తున్నాయని,అధికారులు తమ తమ శాఖల కార్యకలాపాలు చేపట్టడంతో జిల్లాలో అధికార యంత్రాంగం సజావుగా నడుస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టరేట్ లో శాఖలు, కార్యకలాపాల గురించి అవగాహన కల్పించారు. గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని,ఆ పరిస్థితి నేడు మారి,బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని,బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ....నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా,ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు,క్రీడాకారులుగా,వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్ రెడ్డి,డిఆర్వో ఎం. రాజేశ్వరి,కలెక్టరేట్ ఏవో ఎన్.అరుణ, సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరావు, డిఎంసి డిహెచ్ఇడబ్ల్యు ఎస్డీ.సమ్రిన్,అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్స్

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 24,(తరంగాలు):** మండల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జనగాం జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) పింకేష్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్,అలాగే జఫర్ఘడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మండల ఎం ఎం.పీ.డీ.ఓ సుమన్, ఎం ఆర్ ఓ. శంకరయ్యతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఆన్లైన్ ఎంట్రీ ప్రక్రియ జరుగుతునందున ఆపరేటర్



లకు తగు సూచనలు ఇవ్వడం చెయ్యడం జరిగింది. ఏ ఒక్క లబ్ధి దారుడి వివరాలు తప్పుగా ఎంటర్ చెయ్యకూడదు అని మార్గదర్శకాలు జారీ చెయ్యడం



జరిగింది. వీరితో పాటు పంచాయతీ రాజ్,సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేలా చూసుకోవాలి

**-ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రతి ఒక్కరూ రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేలా చూసుకోవడం మన కర్తవ్యం మని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు.రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు నెహ్రూ యువ కేంద్ర,ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు,ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ..ఆధునిక ప్రపంచంలో రవాణా,రోడ్డు ప్రతి మనిషికి నిత్యావసరాలుగా మారాయని,ఒక్కొక్కరు ఒక్కో విధంగా రోడ్లను ఉపయోగిస్తున్నారని అన్నారు. ప్రస్తుత రవాణా వ్యవస్థ ప్రయాణ సమయాన్ని తగ్గించినప్పటికీ,ఇది మానవ జీవితానికి ప్రమాదాన్ని కూడా పెంచిందన్నారు.ప్రతి సంవత్సరం,ట్రాఫిక్ ప్రమాదాలు వేలాది మంది ప్రాణాలను బలిగొంటున్నాయని,కోట్లాది మంది ప్రజలను తీవ్ర గాయాలపాలు చేస్తున్నాయని పెర్కొన్నారు. ప్రతి



సంవత్సరం 1,50,000 మందికి పైగా ట్రాఫిక్ ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని నివేదికలు చెపుతున్నాయని అన్నారు.రోడ్డు భద్రతా విధానాలను పాటిస్తే ట్రాఫిక్ ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చని అన్నారు.భారతదేశంలో 72 శాతం ట్రాఫిక్ ప్రమాదాలు అతివేగం కారణంగా సంభవించాయి.రోడ్డుకు రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం,మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం,వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ వాడడం వంటివి చాలా సాధారణ కారణాలని అన్నారు.కారు ప్రమాదాల బారిన పడిన ప్రతి ముగ్గురిలో ఇద్దరు 18,45 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు వున్నారని తెలిపారు.డ్రైవింగ్ చేసేటప్పుడు పరధ్యానం కలిగించే ప్రధాన వనరులలో ఒకటి సెల్ ఫోన్లు.మోటారు వాహనాన్ని నడుపుతున్నప్పుడు ఫోన్‌లో మాట్లాడటం లేదా సోషల్ మీడియాను బ్రౌజ్ చేయడం చాలా ప్రమాదకరం అన్నారు.మద్యం సేవించి వాహనం నడపవద్దని,ర్యాష్ డ్రైవింగ్,త్రీబుల్ రైడింగ్,కారు డ్రైవర్ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ఉపయోగించాలి.అదేవిధంగ సైక్లిస్ట్ హెల్మెట్ ధరించాలని అన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు,ఆర్ ఐ సాంబశివరావు,నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్,ఎన్ ఎస్ ఎస్ పీఓలు రామకుమార స్వామి,శ్యామలదేవి,షారుఖ్ ఇమ్రాన్,(జాగ్రుతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ) సునంద లెక్చరర్,ఉమెన్స్ డిగ్రీ కళాశాల,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా అధ్యక్షులుగా ఎల్మకంటి నాగరాజు



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 24,(తరంగాలు):**
జనగామ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా ఎల్మకంటి నాగరాజు తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరిని హనుమకొండ కనకదుర్గ కాలనీ వారి నివాసంలో మర్యాదపూర్వగా కలిసి పూల గుచ్చం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కడియం యువసేన సభ్యుడు ఎరుకల రాజు రెడ్డి, తీగరం గ్రామ మాజీ సర్పంచులు గోనె జయపాల్ రెడ్డి, ఎలమకంటి స్వామి . మాజీ ఎంపిటిసి గోనె సంధ్యారాణి రాజేష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ కలకోట అనిల్, గ్రామ శాఖ అధ్యక్షుడు జిట్టబోయిన గోపాల్, సోషల్ మీడియా ఇంచార్జ్ రంగు రమేష్ గౌడ్,కార్యకర్తలు కడారి బిక్షపతి, సముద్రాల కుమారస్వామి, కలకోట స్వామి, సింగపురం అశోక్, ఎల్మకంటి క్రాంతి,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి





**-అర్హులకే సంక్షేమాలు అందాలి**

**-ఎమ్మెల్యే మురళి నాయక్**

**కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ క్షేత్రస్థాయిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**కేసముద్రం, జనవరి 24, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రంలో గణపతి ఫంక్షన్ హాల్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి ముఖ్య నాయకులు,మండలంలోని వివిధ గ్రామ కమిటీ అధ్యక్షుల సమీక్ష సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్,డిసిసి అధ్యక్షులు,జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తలు ప్రోత్సహించాలని పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరు పైన ఉందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేసే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి అందరి అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ప్రణాళికలు రూపొందిచికొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వసంతరావు,ఓలం రమేష్, ఎండీ అయిబ్ ఖాన్,సంకేపల్లి నారాయణరెడ్డి, కాకి విజయ, గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన ప్రమాదం..

**కాన్వాయ్ లో 8 కార్లు ఒకదానితో ఒకటి ఢీ**

**సూర్యాపేట జిల్లా బ్యూరో,జనవరి 24, తరంగాలు**
సూర్యాపేట జిల్లా జాన్ పహాడ్ దర్గాకు వెళ్తున్న క్రమంలో గరిడపల్లి పీ ఎస్ వద్ద ఘటన చోటు చేసుకుంది ఒక కారును మరొక కారు వరుసగా ఎనిమిది కారులు ఢీకొన్నాయి. అయితే కారులో ఉన్న మంత్రి ఉత్తమ్ తో పాటు మిగతా వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మంత్రి వస్తున్నాడు సమాచారం అందుకున్న కార్యకర్తలు రోడ్డుపై ఎదురుచూస్తుండడంతో కారు ఆపమని మంత్రి ఉత్తమ్ కోరడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనక ఉన్న కార్లు ఒకదానికి ఒకటి ఢీకున్నాయి ఎవరికి ప్రమాదం కాకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో ట్రాఫిక్ జామ్ కావడంతో మంత్రి వెళ్లిన తర్వాత ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ముద్దాపురం గ్రామానికి చెందిన పేద కుటుంబంమైన ఇంజమూరు శ్రీనివాస్ గత వారం రోజుల క్రితం గుండెపోటుతో పాటు పక్షవాతానికి గురి కావడం జరిగింది. అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ ఎల్బీనగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ అడ్మిట్ చేయడం జరిగింది. బ్రెయిన్



ట్యూమర్ కారణంగా ఆపరేషన్ కి అధిక మొత్తంలో ఖర్చులు అవుతాయని హాస్పిటల్ యజమాన్యం తెలియజేయడం జరిగింది. దీని కారణంగా ఆత్మకూరు(ఎం)మండల తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా ఆధ్వర్యంలో వస్తుప్పుల నరేష్ మరియు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్ననీ తగిన ఆర్థిక సాయం చేయాలని కోరడం జరిగింది.దీనికి ఎమ్మెల్సీ మల్లన్న స్పందిస్తూ నా వంతు సహాయంగా సహాపడతానని, హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది.

# రైతు ధర్నా లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 24,(తరంగాలు):**
మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల మద్దతుగా నిరసన దీక్ష నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గహాజరై మాట్లాడారు. డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రైతులకు ద్రోహం చేసింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడమే కాకుండా, వారి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోంది. రైతు రుణ మాఫీ పూర్తిగా అమలు చేయలేకపోవడం, వాగ్దానాలను కేవలం ప్రచార హోదాలో పరిమితం చేయడం కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శనంగా నిలుస్తోంది.అని ఆరోపించారు.రైతు భరోసా పథకం కింద రూ. 15,000 అందించాలనే తమ డిమాండ్‌ను తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను పక్కదోవ పట్టించే కాంగ్రెస్ పార్టీ తీరుపై ప్రజలు గట్టిగా స్పందించాలని పిలుపునిచ్చారు.రైతు సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటే, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరికి ప్రజలు తగిన జవాబు చెబుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కడారి శంకర్, మరపాక రవి, కుమార్ మహిళా నాయకులలు గోలి కవిత రెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కొత్వలా కుమార్,నజీర్, సోమిరెడ్డి, రమేష్ గౌడ్,మాచి మార్కెట్ చైర్మన్లు తాటికాయల వరుణ్, పెంతాల రాజకుమార్, చందర్ రెడ్డి,బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు శ్రీధర్,





నియోజవర్గ యూత్ నాయకులు మారపల్లి ప్రసాద్ అన్న అశోక్ గుండె మల్లేష్, మారాపెల్లి కరుణాకర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు,మహిళలు, యువకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం




**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలేరులో జాతీయ బాలల దినోత్సవం నెహ్రు యువ కేంద్ర యాదాద్రి




భువనగిరి సౌజన్యంతో ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది విద్యార్థులతో బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశానికి ఫ్రెండ్స్ అధ్యక్షులు పూల నాగయ్య అధ్యక్షత వహించారు.ఇట్టి సమావేశానికి ప్రధాన వక్తలుగా ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్ మరియు కళాశాల ప్రిన్సిపల్ పూజారి వెంకటేశ్వర్లు కౌన్సిలర్ సమంతా రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పేరపు రాములు, పరిగె రాములు, సీనియర్ లెక్చరర్ వై రవీందర్ మరియు వీ అంతయ్య పరశురాములు రాము జితేందర్ రెడ్డి అబ్బాస్ శ్రీశైలం మరియు ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# పోలీసు పహారా నడుమ ప్రజా పాలన పారుపల్లిలో



**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ పంచాయతీ సెక్రెటరీ అధికారులు గ్రామ ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో నిజమైన పేద ప్రజల పేర్లు లబ్ధిదారుల లిస్టు లేకపోయేసరికి ప్రజలందరూ కూడ ఆందోళన చేసినప్పటికీ పోలీస్ పహారా మధ్యలో ప్రజాపాలన మామ అనిపించుకుని వెళ్లిన అధికారులు నిజమైన అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి కాంగ్రెస్ నాయకులను కాదు. ఆరు పథకాలు 66 మోసాలతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తుల పేరుతో కాలం గడుస్తుంది. భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తాం ప్రజలకు లబ్ధి చేకూరేవరకు ఎలాంటి కార్యక్రమంలాకైనా ముందుంటామని భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి ప్రజలకు అండగా ఉంటామని ప్రజాసమస్యలపై నిత్యం పోరాటం చేయటానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# సహృదయ అనాధ ఆశ్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు నవీన్ జన్మదిన వేడుకలు

**అనాధలకు పండ్లు బ్రేడ్స్ పంపిణీ చేసిన నవీన్ ముదిరాజ్**





**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):**
బిఆర్ఎస్ ఆత్మకూరు(ఎం)మండల యూత్ నాయకులు దండు నవీన్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా రాయగిరిలో ఉన్న సహృదయ అనాధ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి స్ఫూర్తితో వారికి పండ్లు బ్రేడ్స్ పంపిణీ చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ శ్రీనివాస్ నరేష్ రెడ్డి రఘు రెడ్డి సురేష్ స్వామి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ నూతన భవనానికి శంకుస్థాపన

**చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
**జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ**





**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో గుండాల గ్రంథాలయ భవనం నిర్మాణ పనులకి శంకుస్థాపనలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,జిల్లా కలెక్టర్ హనుమంత రావు ,జిల్లా గ్రందాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,మండల కాంగ్రెసు పార్టీ వివిధ శ్రేణుల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతు మహాధర్నాకు పిలుపు నిచ్చిన బిఆర్ఎస్ పార్టీ



**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఈనెల 28న రైతు మహాధర్నాకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్యఅతిథిగా పాల్గొననున్న కెటిఆర్, కార్యక్రమం గురించి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి. ఈ సమావేశంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు సహచర మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,లింగయ్య, భాస్కర్ రావు తదితర ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు



**కేసముద్రం,జనవరి 24( తరంగాలు)**
కేసముద్రం మండలంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు ఎంపీ, వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కేసముద్రం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రవిచంద్ర పుట్టిన రోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీ ముదిరాజ్ రవిచంద్ర పారిశ్రామిక రంగంలో ఉన్నతమైన స్థానంలో ఉండి పేద ప్రజలకు అండగా ఉంటూ తాను సంపాదించిన దాంట్లో పేద ప్రజలకు సహాయం చేస్తూ పారిశ్రామిక రంగంలో కొన్ని వేల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. అలాగే బి ఆర్ ఎస్ పార్టీని అన్ని విధాల అండగా ఉంటూ పార్టీని అభివృద్ధి చేస్తూ పార్టీ కార్యకర్తలకు చేదోడువాదోడుగా ఉంటూ ఎవరు ఏ ఆపద వచ్చిన తన తలుపు తడితే సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, మోడం రవీందర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కాంపాటి మహేందర్, కొమ్ము రాహుల్, పందుల సంజీవ, రామడుగు శ్రీనివాస్, తోనుపు నూరి జగదీష్, భాను తార సింగ్, వంగాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# 107 సర్వే నంబర్ ప్రభుత్వ భూమికబ్జా





**-ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉవ్వెత్తున లేస్తుంది**
**-కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్**

**మహబూబాద్ జిల్లా బ్యూరో జనవరి 24 (తరంగాలు)**
ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ తో కలిసి 107 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి కబ్జా ను పరిశీలించిన డాక్టర్ వివేక్ ప్రభుత్వ భూమి కబ్జా పై కన్నెర్ర చేసిన డాక్టర్ వివేక్ ఎల్ హెచ్ పీఎస్ నేతలు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు తెలియజేశారు ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు లేక పట్టా భూముల్లో నిర్మాణం చేస్తూ పేద కుటుంబాలు ఇబ్బంది పడుతుంటే – ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ప్రభుత్వ భూమిని ఎందుకు గంజుకోవడం లేదు పట్టా భూములును గుంజుకునే ధైర్యం వున్న అధికారులకి– ప్రభుత్వ భూములను గుంజుకొనే ధైర్యం లేదా మేము ప్రభుత్వ భూమిని కాపాడటం కోసం వచ్చాం ప్రభుత్వానికి భూమి అప్పజెప్తాం కబ్జాదారులకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై మరియు ప్రభుత్వంపై హైకోర్టు లో రిట్ పిటిషన్ వేసి కోర్టుకు ఈడుస్తాం. కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ సలహాదారుడు విష్ణు నాయక్,శివ వర్మ నాయక్, సోమోజి నాయక్, మంగిలాల్ నాయక్,శ్రీను నాయక్,రమేష్ నాయక్, మోతీలాల్ నాయక్,కిసాన్ పరివర్ మండల ఇన్చార్జి ఏడేళ్ళు వెంకన్న,వెంకటేశ్వర్లు,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పథకాలలో అర్హులకు న్యాయం చేయకుంటే పోరాటమే



**-ప్రజలకు భరోసా ఇవ్వని గ్రామ సభలు**
**-ప్రభుత్వం నుండి స్పష్టత లోపించడమే కారణం**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24(తరంగాలు):**
ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రామసభలు లబ్ధిదారులు ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని గ్రామ సభలు ప్రజలకు భరోసా ఇవ్వలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గ్రామ సభలు ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా జరగలేదని అర్హులను గుర్తించడంలో ప్రభుత్వం వైపు నుండి స్పష్టత లోపించడమే ఇందుకు కారణం అని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న ఇల్లు రేషన్ కార్డులు లేని ప్రజలు తమకు రేషన్ కార్డు ఇల్లు ఇళ్ల స్థలాలు లేవని స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో కూడా ఇల్లు ఇళ్ల స్థలాలు లేని వారు రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారి ఇళ్ళ ముందు ఫోటోలు కూడా తీశారని దీని వలన ప్రజలు తమకు ఇల్లు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సంతోషం వ్యక్తం చేశారని కానీ వార్డు సభలలో పూర్తిస్థాయి అర్హులుగా ఉన్న వారి పేర్లు కూడా రాలేదని దీని వలన ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆరోపించారు. అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి అర్హులు ఎవరో గుర్తించి లిస్టు తయారు చేసినప్పటికీ అర్హుల జాబితాలో పేరు లేని వారిని మరల దరఖాస్తు చేసుకోండి అంటూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిభందనలు పేరుతో కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భూమి లేని ప్రతి పేదవాడికి ఈ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఇలా తూతూ మంత్రంగా వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అర్హులకు న్యాయం జరిగే విధంగా సభలు ఉండట్లేదని ఆయన ఆరోపించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల జిమ్మిక్కు లాగానే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుంది తప్ప ప్రజలకు లబ్ధి చేకూరేలా ప్రణాళిక బద్ధంగా లబ్ధిదారులు ఎంపిక లేదని ఆయన ఆరోపించారు. దరఖాస్తు విధానం పేరుతో కాలయాపన చేయకుండా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో కూడా అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు పెట్టిన దరఖాస్తుకు ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరించాలని సూచించారు. అర్హులకు అన్యాయం జరిగితే ప్రజలను కలుపుకొని పోరాటాలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# పొంగులేటి నీకు దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేయి





**-ఇదే పాలేరులో పోటీ చెయ్.ప్రజా నిర్ణయం ఎట్లా ఉంటుందో నీకు అర్ధమవుతుంది**

**-గ్రామసభల్లో ప్రజా ఆందోళన వెనుక బీఆర్ఎస్ పార్టీ ఉందని చెప్పటం మీ మూరఖత్వం**

**-గ్రామ సభల్లో పోలీసు పహారా ఎందుకు**

**-తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 24(తరంగాలు) ఖమ్మం :**
కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు రోజులుగా చేస్తున్న హడావుడి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓట్లు వేశామని అని భావిస్తున్నారు.ఇందిరమ్మ కమిటీల పేరుతో గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు బ్లాక్ షీప్ ప్రోగ్రాములు అని కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పుకుటుంన్నారు.గ్రామ సభల్లో ఏ ఒక్క చోట కూడా గొడవలు లేకుండా గ్రామ సభలు నిర్వహించలేదు.ఏ ఒక్క గ్రామ సభల్లో కూడా ఏ ఒక్క ఎమ్మెల్యేలు కానీ మంత్రులు పాల్గొనలేదు,ప్రజలు గ్రామ సభల్లో పేరు రాగానే ఇళ్ల,రేషన్ కార్డులు వచ్చాయని భావిస్తున్నారు,లిస్ట్ లో ఎలిజిబుల్ లిస్ట్ చదవడం లేదని లిస్ట్ చదివితే అక్కడే అధికారులకు, నాయకుల గుడ్డలు ఊడదీసి కొడతారు.ఇళ్లలో పనులు చేసుకునే వారికి మాత్రం పేరు రాలేదు కాని ఇంటి యజమానులకు మాత్రం లిస్ట్ లో పేరు వచ్చింది.ఇందిరమ్మ కమిటీ వాళ్ళు బీఆర్ఎస్ పార్టీ ని మినహాయించి, కాంగ్రెస్,సీపీఎం, సీపీఐ, టీడీపి పార్టీలు కలిసి కమిటీలు వేశారని,ఆ కమిటీ వాళ్ళు కూడా ధర్నా లు చేస్తామని చెప్తున్నారు.కొన్ని చోట్ల ఇందిరమ్మ కమీటి వాళ్లే కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి.గ్రామ సభలను వ్యతిరేకిద్ధమంటే మేమే ఘర్షణలకు బాధ్యులం అంటారని వ్యతిరేకించడం లేదు.ప్రజలే స్వచ్ఛందంగా గ్రామ సభల్లో తిరగబడ్డారు. ఘర్షణ లు వెనక బి ఆర్ ఎస్ ఉందని చెప్పడం అవివేకంకాంగ్రెస్ పార్టీ దగుర్భాజి సర్వేల వలన ఘర్షణలు చెలరేగుతున్నాయి. మీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడ మీ సర్వే నీ వ్యతిరేకిస్తున్నారు. దరఖాస్తు దారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు వారికి దరఖాస్తు తీసుకున్నట్లు ఎటువంటి రశీదు కూడా ఇవ్వడం లేదు.ఖమ్మం లో ప్రభుత్వ పెన్షన్ లు తీసుకునే వారికి కూడ లిస్ట్ లో పేర్లు వచ్చాయి.ఇక రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు లో పర్యటించినప్పుడు ఇది నిరంతర ప్రక్రియ లిస్ట్ లో పేరు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు,అస్సలు పేదోడు మాత్రం లిస్ట్ లో పేరు రాదు ప్రభుత్వ ఉద్యోగస్తులకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రభుత్వ పెన్షన్ లు తీసుకునే వారికి మాత్రం లిస్ట్ లో పేరు వస్తుంది.మేము ఏ ఒక్కరినీ రెచ్చగొట్టడం లేదు,ఏ మంత్రి,ఎంఎల్ఏ లు గ్రామ సభల్లో కూర్చొన్నారా!బీ ఆర్ ఎస్ కు డిపాజిట్ లు కూడా దక్కవు అంటున్నారు,నీకు నిజంగా చేతనైతే నువ్వు రాజీనామా చేసి ఎన్నికలకు రా మా కందాళ ఉపేందర్ రెడ్డి పై పోటీ చెయ్ నీకు డిపాజిట్ కూడా రాదు.బి ఆర్ ఎస్ పై అవాకులు చవాకులు పేలుతున్నారు.ప్రతి గ్రామ సభ దగ్గర పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు పోలీసుల బందోబస్తు లేకుంటే ప్రజలు మిమ్మల్ని కొడతారని భయమా, పోలీసులను పెట్టీ గ్రామ సభలు పెట్టే పరిస్థితికి వచ్చింది.కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీ విడిచి పెట్టదని,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళు ,,భరోసా లో ఎవరికైతే అన్యాయం జరిగిందో వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుంది.మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ ప్రదేశాల్లో, జ్యోతి రావు ఫులే భవన్ లో దరఖాస్తుల స్వీకరణ,కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో మంత్రుల ద్వారా స్వీకరణ,కల్లెక్టర్ల ద్వార గ్రేవేన్స్ డే లో స్వీకరణ,ఇన్ని విధాలుగా స్వీకరించాక హామీల అమలుకు మాత్రం చేతులు రావట్లేదు.చోద్యం చూస్తున్నారు.420 హామీలు ప్రకటించి,మీరు కూడా అలానే తయారైన వైనం కనపడ్తుంది.ఇన్ని లక్షల దరఖాస్తులు వచ్చాక మీరు,పరిశీలించడానికి ఎంత సమయం తీసుకుంటారు.ఈ నెల 26వ తారికున తుది జాబితా విడుదల చేస్తాం అని ప్రకటించారు,మరి గ్రామ సభలు అయ్యేదాకా దరఖాస్తులు చేసుకోమన్నారు, మరి వాటిని కూడా దీనిలో చేరుస్తారా!సంవత్సర కాలం దరఖాస్తులు తీసుకున్నారు,మరి అమలుకు ఎన్ని సంవత్సరాల కాలం కావాలి.గ్రామ సభల ద్వార మీ చాతకాని తనం బయట పడింది.దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం లా మారింది..ఎన్నిసార్లు పేదలు దరఖాస్తులు చేసుకోవాలి.మీ వైఫల్యం తో..గ్రామాల్లో ప్రజలు వర్గాలుగా విడిపోతున్నారు.వాళ్ళ మధ్య గొడవలు సృష్టించేలా ప్రభుత్వ వైఖరి ఉంది.మీ కమిటీ సభ్యులను ఊరికిచ్చి కొట్టారు,ఒక దగ్గర ఆత్మ హత్య ప్రయత్నం చేసారు,ఒక దగ్గర సెల్ టవర్ ఎక్కారు, ఇది పేదవాడి కడుపు మండి జరిగినది,ఇది మీ మిద తిరుగుబాటు కు నిదర్శనం.ప్రతిపక్ష పార్టీ గా ఉండి మేము ఎక్కడ కూడా గ్రామ సభలు వ్యతిరేకించమని పిలుపు నివ్వలేదు,మేము కూడా అవి ప్రశాంతంగా జరగాలి అని అనుకున్నాం,మేము పిలుపు నిచ్చినట్లయితే,ఎక్కడ కూడా ఒక సభ జరగదు,ఇది ప్రజలకు మంచి జరుగుద్ది అని మేము ఎక్కడ మేము అడ్డుకోలేదు.కానీ మీ భస్మా సుర తెలువులు బయట పెట్టుకున్నాక మీరే,ప్రజల ఆగ్రహానికి లోనవుతారు.ఈ సమావేశం లో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల (ఆర్ జె సి) కృష్ణ,మాజీ తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,ఖమ్మం మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ & కార్పొరేటర్ కర్నాటి కృష్ణమూర్తి,మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,రెడ్డెం వీర మోహన్ రెడ్డి,ఖమ్మం టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు,నాయకులు బాదావత్ బాలాజీ,యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ,ఉద్యమకారులు పగడాల నరేందర్,తదితర నాయకులు పాల్గొన్నారు.విలేకర్ల సమావేశం అనంతరం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదినం సందర్భంగా ఖమ్మం బీఆర్ఎస్ కార్యాలయంలో వద్దిరాజు రవిచంద్ర చే కేక్ కట్ చేయించారు.

# సేవకు చిరునామా నవ లిమిటెడ్






**-ఆ పరిశ్రమ ద్వారా సేవలు మరువలేనివి**

**-ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య**

**-ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ గోడ వాష్ రూమ్స్ ప్రారంభోత్సవం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24(తరంగాలు):**
పాల్వంచ నవ లిమిటెడ్ నిర్వహిస్తున్న సామాజిక కార్యకలాపాలలో భాగంగా టేకులపల్లి మండలం పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తడికలపూడి నందు ప్రాథమికోనంత పాఠశాలకు కొత్తగా నిర్మించిన ప్రహరీ గోడ వాష్ రూమ్స్ ను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. గత నాలుగు




దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని కోరారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు.జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్




ఎంజిఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం శ్రీహరి రెడ్డి, ఎన్.ప్రసాద్, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, సివిల్ ఇంజనీర్ ఎన్.శ్రీనివాసరావు, అశోక్, కృష్ణారావు, ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన మండలంగా మల్లంపల్లి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 24 (తరంగాలు)**
ములుగు జిల్లాలోని మల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేసిన తెలంగాణా రాష్ట్ర మంత్రులు సీతక్క ,కొండా సురేఖ ,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అనంతరం నూతన తహసిల్దార్ కార్యాలయం ప్రారంభించి,ర్యాలీగా వెళ్లి మల్లంపల్లి మండల ఏర్పాటు కృతజ్ఞత సభలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ట్రెక్కర్ చైర్మన్ రవీందర్ రావు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవి చందర్ ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాం రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మండల,బ్లాక్ అధ్యక్షులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

**-చదువుతూనే అభివృద్ధి**

**-క్రమశిక్షణతో ముందుకు పోతే ఫలితాలు**

**-పాఠశాల హెచ్ఎం డాక్టర్ ప్రభుదయాల్**

**-రామవరం పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24(తరంగాలు):**
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోగల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలిక విద్యా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రభు దయాల్ బాలికా విద్య ఆవశ్యకతను గురించి వివరించారు. పట్టుదలతో ధైర్యంతో చదవాలని చదువే అన్నింటికి పరిష్కారం అని తెలిపారు. అనంతరం ప్రతిరోజు క్రమంగా పాఠశాలకు హాజరవుతున్న విద్యార్థినులకు నూతన దుస్తులు జామెట్రీ బాక్సులు వారి తల్లులకు చీరలను ప్రోత్సహంగా హెచ్ఎం ప్రభుదయాల్ అందజేశారు. బాలికలను చక్కగా చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు లక్ష్మీ, జ్యోతి, అనిత, ఇందిర విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామ స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 24(తరంగాలు) ఖమ్మం :**
క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాత పాల్వంచలోని సాయి యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.శుక్రవారం పాత పాల్వంచలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో కొత్వాల పాల్గొని, ప్రసంగిస్తూ గెలుపు ఓటములను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయనీ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని కొత్వాల అన్నారు. క్రికెట్ పోటీల విజేతలు క్రికెట్ పోటీలో మొదటి బహుమతి ఫరీద్ 7 జట్టు గెలుచుకోగా,వీరికి యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ రూపాయలు 30,000 /- నగదు, షిల్డు స్పాన్సర్ చేశారు.రెండవ బహుమతి యాసిన్ 7 జట్టు గెలుచుకోగా, వీరికి పాత పాల్వంచకు చెందిన చిన్న పండు రూపాయలు 15,000 /- నగదు, షిల్డు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి యూత్ సభ్యులు గంగపురి శశి,కంచర్ల ప్రవీణ్,గంగపురి సతీష్,మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,చిన్న పండు,ఉండేటి శాంతివర్ధన్, అజిత్,ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిధుల నుండి రఘునాథపురంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్.ఆర్.ఇ.జి.యస్. మరియు యస్.డి.ఎఫ్ నిధులలో నుండి 25 లక్షల సిసి రోడ్లు పనులను ప్రారంభంచిన నాయకులు గ్రామ ప్రజలు ప్రభుత్వా విప్ బిర్లా ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మా గ్రామం పెద్ద గ్రామం కావున అధిక మొత్తంలో సి సి రోడ్లు సైడ్ డ్రైన్లు మంజూరు చేయుటకు కృషీ చేయగలరు అని గ్రామ ప్రజలు కోరారు.

## పోత్నక్ రోజా చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించిన భువనగిరి ఎంపీ చామల





**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్ సతీమని రోజా ఇటీవల మృతిచెందగా శుక్రవారం రోజు భువనగిరి జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో వారి చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆవేద్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ బాలయ్య, మాజీ కౌన్సిలర్ నర్సింహా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిళ్లపాటి సురేందర్ రెడ్డి, నూక కిరణ్, అడ్వకేట్ యుగంధర్, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, నాయకులు అత్తార్, హెరెకర్ శ్రీను ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాసాన్ పల్లి,గంగపురం, నునిగూడెం, అనంతరం గ్రామాల్లో శుక్రవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత కలెక్టర్ కర్యాలయులుగా తయారు చేయాలి



**జనవరి 24(తరంగాలు): మెదక్.** ఈ ఆఫీస్ ను అమలు చేసి పేపర్ పై పని తగ్గించాలనీ, కలెక్టర్ కార్యాలయం లో పూర్తి గా ప్లాస్టిక్ నియంత్రించాలని ,ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా తీర్చి దిద్దాలన్నారు. విద్యుత్ ను ఆదా చేయాలని అనవసరంగా విద్యుత్ ను ఉపయోగించకుండా ఉండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి





**-వసతి గృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**-వసతి గృహాల తనిఖీ లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శి, మత్స్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24 (తరంగాలు):** వసతి గృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల కార్యదర్శి, మత్స్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీనియర్ ఐఏఎస్ అధికారుల సోషల్, మైనారిటీ, బీసీ గిరిజన సంక్షేమ హాస్టల్లో రాత్రి తనిఖీ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం జిల్లాలో పాల్వంచలో బొల్లోరి గూడెంలో ఉన్నటువంటి టీజీ ఎంఆర్ఎఫ్ వసతి గృహం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహాల గదులను పరిశీలించారు. అనంతరం స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన బియ్యం ఆహార పరిశీలించారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారిని పరిశీలించి వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థులతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఆమె సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ స్కూళ్ళు పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం అల్పాహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భోజనం వండడానికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని నాసిరకం నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని ఆదేశించారు.నాసిరకమైన బియ్యం ఇతర ఆహార పదార్థాలు కూరగాయలు సరఫరా చేసినట్లైతే తహశీల్దాంకు సమాచారం అందించాలని వాటి స్థానంలో నాణ్యమైన సరుకులు కేటాయించేలా చర్యలు తీసుకుంటారని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఉపాధ్యాయులు వంతుల వారీగా ఆహార పదార్థాల నాణ్యతను తప్పనిసరి పరిశీలించాలని ఆదేశించారు. కాగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాల్లో నీటి వసతి మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, పాల్వంచ ఎంఆర్ఓ వివేక్ మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ కు గౌరవ వందనం అదిరిపోవాలి







**-జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాసరావు**

**-సింగరేణి సెక్యూరిటీ ముందస్తు కవాతు సాధన**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24(తరంగాలు):** సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ ప్రధాన వేడుకలలో ముఖ్యఅతిధి సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పాల్గొంటున్నా నేపథ్యంలో ఆయనకు గౌరవ కవాతు వందనం చేసేందుకు ముందస్తు సాధన కార్యక్రమాన్ని శుక్రవారం సింగరేణి ప్రకాశం స్టేడియంలో నిర్వహించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాసరావు జిఎం(సెక్యూరిటీ) సిహెచ్. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముందస్తు కవాతు సాధన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఈనెల 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ ప్రధాన వేడుకలలో ముఖ్యఅతిధిగా సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేస్తారని చెప్పారు. సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ కలర్ పార్టీ బ్యాండ్ పార్టీ బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గౌరవ కవాతు వందనం(మార్చ్ పాస్ట్) కార్యక్రమాల ప్రదర్శనల ముందస్తు సాధన చేయించటం జరిగిందని పేర్కొన్నారు. సాధన అనంతరం మెరుగైన పెరేడ్ సాధన కొరకు తగు సలహాలను సూచనలను అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు తీసుకొనవలసిన మార్పులను చేర్పులను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు, జిఎం (సెక్యూరిటీ) సిహెచ్. లక్ష్మీనారాయణ, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి.జాకీర్ హుస్సైన్, మేనేజ్మెంట్ ట్రైనీ (పర్సనల్)కే.ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి. పోస్ నెట్, సెక్యూరిటీ సిబ్బంది సీనియర్ స్కౌట్ లీడర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

**-కొత్తగూడెం డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్**

**-ఘనంగా డ్రైవర్స్ డే.. పలువురు సంఘీభావం**







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24(తరంగాలు):** ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం అందరికీ సురక్షితమని ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సు డ్రైవర్లందరికీ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతున్నట్లుగా కొత్తగూడెం ఆర్టిసి డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ పేర్కొన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం బస్ డిపో ఆధ్వర్యంలో ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలను నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా డ్రైవర్లు విద్యార్థులు ప్రత్యేక ప్రదర్శన నిర్వహించి బస్సుల్లోనే ప్రయాణం సురక్షితమంటూ నినాదాలు చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడవద్దని సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని మద్యం సేవించి బస్సును నడపకూడదని చెప్పారు. రోడ్డు భద్రతలో డ్రైవర్లు తన వంతు పాత్ర పోషించాలని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారులతో పాటు డ్రైవర్లు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి





**-రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల**
**-249 కోట్లతో వరద డ్రైయిన్ పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి కావాలి**
**-8 కోట్లతో స్లాటర్ హౌస్ నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 24(తరంగాలు)**
ఖమ్మం : నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి లోని 8వ డివిజన్ లో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి,విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ...3 కోట్ల 95 లక్షలతో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని,ఇది వైద్య కళాశాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజులలో అక్కడ కూడా రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో నివాసాలు కోల్పోయే పేదలకు స్థలం,ఇంటి నిర్మాణం చేసి అందించాలని అన్నారు.నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.గతంలో వచ్చిన వరద పరిస్థితులు పునరావృతం కావద్దని 249 కోట్లతో డ్రైయిన్ పనులు శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని,వేసవికాలం లోపు పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు.స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని,దీనికి అనువైన స్థలాన్ని వెంటనే ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని మంత్రి కమీషనర్ కు సూచించారు.సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ కోసం మౌళిక వసతుల కల్పనకు 8 కోట్ల 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గణతంత్ర దినోత్సవం నాడు శంకుస్థాపన చేయాలని అన్నారు.ఖమ్మం నగరం పరిధిలో ఉన్న మున్సిపల్ పార్కులను శుభ్రం చేస్తూ,సాయంత్రం ప్రజలు ఆహ్లాదకరంగా గడిపే విధంగా ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయలను మంజూరు చేస్తున్నామని,ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని అన్నారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో 5 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అన్నారు.ఖమ్మం ఖిల్లాకు సంబంధించి రోప్ వే పనులు 30 కోట్లతో చేపట్టామని,వీటికి త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అన్నారు.మనం చేపట్టే పనులు సకాలంలో పూర్తి కావడంతో పాటు నాణ్యతతో ఉండాలని,10 కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు. రాబోయే 6 నెలల్లో ఖమ్మం పట్టణం రూపు రేఖలు మారిపోయాయనే మంచి పేరు రావాలని, ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు చేసే పనులకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని రైతులకు ఖమ్మం నగరంలో అవసరమైన వసతులు కల్పించాలని,రైతుబజార్ లో సౌకర్యాలు కల్పించాలని,ప్రజలకు తాజా కూరగాయలు, పండించిన రైతులకు లాభం జరిగేలా చూడాలని, రైతులు ఆయిల్ పామ్ వేయాలని, మండలంలోని 30 చెరువులు ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా నింపే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ...మంత్రి సూచనల ప్రకారం కార్పోరేషన్ లో విలీన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు.నూతన పథకాల అమలుపై ఈ డివిజన్ లో వార్డు సభ ప్రశాంతంగా జరిగిందని,నూతనంగా వచ్చిన 500 దరఖాస్తులను పరిశీలించి అర్హులైన జాబితాను తయారు చేస్తామని అన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలింపు వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశామని,పారిశుద్ధ్య ఇన్స్ పెక్టర్ పని తీరును సైతం పర్యవేక్షిస్తున్నామని అన్నారు.నగర పురపాలక సంస్థ పని తీరు పై సలహాలు,సూచనలు,ఫిర్యాదులు స్వీకరించేందుకు నగరంలో ఒక వేయి ప్రదేశాలలో క్యూఆర్ కోడ్,మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫోన్ నెంబర్ 8333 833 696 ఏర్పాటు చేశామని,వీటికి వచ్చే ఫిర్యాదులను 24 గంటలలో పరిష్కరిస్తామని అన్నారు.సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఖమ్మం నగరం సరిహద్దుల్లో 7 బౌండరీలను గుర్తించి అక్కడ స్వాగత బోర్డులతో పాటు సిసి కెమేరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రజలకు ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో జనవరి 25న శనివారం రోజున ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని అవసరమైన వారు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ,జెడ్పీ సి.ఈ.ఓ.దీక్షా రైనా,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు,ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందేలా చేస్తామని ఎంపీడీవో శ్రీవాణి





**తరంగాలు జనవరి 24 చెన్నారావుపేట**
మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వలక్ష్యం.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వధ్యేయం.లిస్టులో పేర్లు రాలేదని ఆందోళన చెందవద్దు. అన్నారు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చు.ఉప్పరపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణంరాజు మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఆరుదులు 553 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అరుదులు 108 తెల్ల రేషన్ కార్డ్స్ అరుదులు 201 నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ప్రభుత్వం పేదల కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు



రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ అందుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల జనవరి 26 నుండిరాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతో గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు,రైతుభరోసా కిందరైతుకు పెట్టుబడిసాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12వేలరూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని స్పష్టం చేశారు. లిస్టులో పేర్లు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని,దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఈ పథకాలు అమలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీవాణి పంచాయతీ సెక్రెటరీ కృష్ణంరాజు ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు రమేష్ ఫీల్డ్ అధికారి మనోహర్ ఎమ్మార్వో జూనియర్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు

# సృష్టి కర్త అయిన దైవానికి భయపడుతూ జీవించాలి

**-సమాజంలో మానవ సంబంధాలు రోజు రోజుకు విచ్ఛిన్నం కావడం బాధాకరం**
**-జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24 (తరంగాలు):**
సృష్టి కర్త అయిన దైవానికి భయపడుతూ జీవించాలని మానవ సంబంధాలు రోజు రోజుకు విచ్ఛిన్నం అవుతున్నాయని జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని "మస్జీద్ ఏ అక్సా"లో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ సంబంధాలు రోజు రోజుకు విచ్ఛిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి పాదాల చెంత స్వర్గం ఉందని పేర్కొన్నారు. జీవితాంతం తల్లిని భూజాల మీద మోసుకుని తిరిగి సేవ చేసిన ఆమె మనల్ని ప్రసవ వేదనలో అనుభవించిన చిన్న నొప్పి యొక్క ఋణాన్ని కూడా తీర్చుకోలేమని మన ఆయువు ఆరోగ్య ఐశ్వర్యాలు తల్లి తండ్రుల దీవేనలోనే ఉన్నాయని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని ఆయన బోధనలను ఆచరించడమే నిజమైన దైవ భక్తి అని అన్నారు. సాటి మనిషి కష్టాలను దూరం చేయడంలో సమాజంలోని ప్రతి ఒక్కరితో మంచితనంతో నడుచుకుంటే జీవితంలో ఆనందం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ అన్వర్, గౌస్, ఇమామ్ షరీఫ్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు అండ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి





**తరంగాలు జనవరి 24 చెన్నారావుపేట**
చెన్నరావుపేట మండలం గురిజాల గ్రామం లో జరిగిన గ్రామ సభలో అర్హులైన పేదవాడికిఅండగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రజా పాలన నిలుస్తుందని స్థానిక దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది అమలు చేస్తుందని అధైర్యపడవదని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 2 లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు 500లకే అందిస్తున్నామని, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలను కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని అన్నారు.

## తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డా.పగిడాల జలంధర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):**
హైదరాబాదులోని తుర్కయంజల్ శుభం కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ 25 జిల్లాల పాఠశాల ప్రతినిధులు హాజరై నూతన అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి,తల్లిదండ్రులకు ఫీజులు అందుబాటులో ఉంచడానికి ,బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ హామీ ఇస్తుందని తెలిపారు. నాపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీకీ, వివిధ జిల్లాల అధ్యక్షులకు, పాఠశాల కరెస్పాండెంట్ లకు ధన్యవాదములు తెలిపారు.

## స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు



**ఆలేరు ఆర్సీ, జనవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామ పరిధిలో గల స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ విద్యా ప్రముఖత, క్లినికల్ ట్రయల్స్, డేటా మేనేజ్‌మెంట్, ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు అనే అంశాలపైన క్లింఆక్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు మరియు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లిన్‌ఆక్సీ సీఈఓ సతీష్ వేమవరపు, ప్రతినిధులు డాక్టర్ కె రమాకాంత్, రవితేజ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అనిత, సెక్రటరీ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ ఉదయకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే హేమమాలిని పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు విద్యార్థులకు క్లినికల్ రీసెర్చ్, ఫార్మకోవిజిలెన్స్, రేగులటరీ అఫైర్స్, ఫార్మా ఇండస్ట్రీ ఉద్యోగాలు సాధించడానికి ఉపయోగ పడుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా మత్స్యగిరి, ఏఓ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలు నాంపల్లి కృష్ణవేణి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కంది కృష్ణ చైతన్య రెడ్డి

**కృష్ణవేణి మృతి పట్ల సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ యువ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి.**



**తరంగాలు జనవరి 24చెన్నారావుపేట** చెన్నారావుపేట మండలం పాత ముగ్ధంపురం గ్రామానికి చెందిన నాంపల్లి కృష్ణవేణి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రోజున తుది శ్వాస విడిచారు. ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ యువ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి మృతురాలి ప్రార్థివదేహానికి పూలమాలేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నాంపల్లి కృష్ణవేణి మృతి పట్ల బాధను వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి బషీర్, ఉపాధ్యక్షులు పోలేపల్లి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మేకల సదానందం, నాంపల్లి మల్లయ్య, సమ్మయ్య, నాంపల్లి వీరయ్య, కొమురయ్య, మంచిగా రాములు, దొనికల చంద్రమౌళి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న ఎంపీ






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 24 (తరంగాలు)** మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క,కొండా సురేఖ తో కలిసి సమ్మక్క సారక్క దేవతలను దర్శించు కోవడం జరిగింది. అనంతారం ఐటీడీఏ క్యాంప్ కార్యాలయము లో జాతర రివ్యూ మీటింగ్ లో పాల్గొని,చిన్న జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తం కావాలని అధికారులకు సూచించారు ఈ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ ,ఎస్పీ ,ఐటీడీఏ పీవో ,డి.ఎఫ్.ఓ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## నివాళులు అర్పించిన పెద్ది



**నర్సంపేట/ఖానాపురం జనవరి 24 (తరంగాలు)** ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామ మాజీ సర్పంచ్ ఎర్ర నాగుల అచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారి గ్రామానికి వెళ్లి మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడీసీ ఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, ధర్మరావుపేట గ్రామ కమిటీ బాధ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కటిక పేదలకు ఇండ్లు రాకుంటే పోరాటం

**-సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్**

**-పట్టాలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షలు ఇవ్వాలి**

**-25, 26 వార్డులో అధికారులను నిలదీసిన సీపీఎం నేతలు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24 (తరంగాలు):** అర్హులైన కటిక పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాకుంటే పోరుబాట తప్పదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 25, 26వ వార్డులో ప్రారంభమైన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రజలకు కేటాయింపులలో అవకతవకలు జరిగాయని ఉన్నవారికి ఇల్లు వచ్చాయని లేనివారికి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబుతారీతనంగా రసీదులు ఇవ్వాలని కోరారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని భూక్యా రమేష్ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్య రమేష్ విమర్శించారు.నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు రాకపోతే వెంటనే విచారణ చేపడతామని రానివారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని పట్టా లేకున్నా కూడా ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలు అధికారులు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎన్ ఎస్ రాజు, గూగుల్ చక్రం, విజయ్ మోహన్, హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**-చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24(తరంగాలు):** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలని ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్పీ రోహిత్ రాజు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఎస్సైలు రవి, జుబేదా బేగం సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సాహ సభ




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 24 (తరంగాలు)** సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నాడు దేశ స్వతంత్ర సంగ్రామ సమయాన బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అంతరాలు లేని సమ సమాజం లక్ష్యం కై రష్యన్ విప్లస్ఫూర్తితో 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆర్భించిన విషయం అందరికీ విధితమే స్వతంత్ర ఉద్యమ కాలంలో సిపిఐ పై నాటి బ్రిటిష్ పాలకులు నిషేధం విధించినప్పటికీ రహస్య ఉద్యమం నిర్మించడం జరిగింది నాటి హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలనలో రజాకాలు,దొరలు,దేశముఖ్లో జాగీర్ధాలు సాగించిన దౌస్తిక పాలనపై భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చింది సిపిఐ 4000 మంది అమరుల రక్త తరపునతో పాటు జైలు జీవితాలు హత్యలు దాడులు ఎదుర్కొని వేలాది మట్టి మనసులతో సాగించి ప్రపంచ ప్రఖ్యాత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసింది సిపిఐ తర్వాత కలంలో భూస్వామ్య ఫ్యూడల్ శక్తులు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటం నిరంతర నిర్వహిస్తూ వస్తుంది సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో సిపిఐ శతాబ్ది ఉత్సవ సభను విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు అజయ్ సారధి రెడ్డి పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# నవ లిమిటెడ్ సేవలు అభినందనీయం






-రెవెన్యూ డివిజనల్ అధికారి మధు
-నవ లిమిటెడ్ సహకారంతో రక్షిత మంచినీటి పథకం
-నీటి సదుపాయం ఏర్పాటుతో గ్రామస్తులు నవ లిమిటెడ్ సంస్థకు కృతజ్ఞతలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24(తరంగాలు):**
పాల్వంచ నవ లిమిటెడ్ ద్వారా నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం నందు ఏర్పాటు చేసిన 26వ సురక్షిత మంచినీటి కేంద్రాన్ని శుక్రవారం ఆర్డీవో డి.మధు ప్రారంభించడం జరిగింది.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషిత మంచినీటి వలన వచ్చే రోగాలను ఆదిగమించడానికి ఈ సురక్షిత మంచినీటి కేంద్రం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.గ్రామములో ప్రజలు అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగిచుకోవాలని కోరారు. నవ లిమిటెడ్ చేస్తున్న వివిధ సంఘ సేవా కార్యక్రమాలను కొనియాడారు. జనరల్ మేనేజర్ సి.యస్. ఆర్. ఎంజిఎం. ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. ఇదిలా ఉండగా మైలారం గ్రామస్థులు సురక్షిత మంచినీటి కేంద్రం కొరకు తీర్మానం చేసుకొని నవ లిమిటెడ్ యాజమాన్యాన్ని సంప్రదించడం జరిగింది. వారు వెంటనే ఈ సురక్షిత మంచినీటి కేంద్రం నిర్మాణం చేపట్టి మైలారం పంచాయతీకి అప్పగించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఖాదారేంద్ర బాబు చీఫ్ లైజన్ ఆఫీసర్, ఎన్. సత్యనారాయణ, సి.యస్.ఆర్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అవగాహన సదస్సు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24(తరంగాలు):**
కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు హెల్త్ ఎవర్నెస్ అవగాహన సదస్సును శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జిఎం ఎం.షాలేం రాజు పాల్గొని మాట్లాడారు. సింగరేణి హెల్త్ క్యాలెండర్ లో భాగంగా ఈ నెలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు బయో మెడికల్ వేస్టేజ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పక శిరస్త్రాణం (హెల్మెట్) ధరించి ప్రయాణించాలని అలాగే కార్ లో ప్రయాణించేటప్పుడు తప్పక సీట్ బెల్ట్ పెట్టుకుని ప్రయాణించాలని తద్వారా ప్రయాణం చేసేవారు సురక్షితంగా ప్రయాణం చేయవచ్చని వాహనాలపై అధిక వేగంగా ప్రయాణం చేయకూడదని తెలియజేశారు. అలా చేయడం ద్వారా వారికి వారి కుటుంబ సభ్యులకు కూడా భద్రతగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఉద్యోగులు విధులకు వచ్చేటప్పుడు తప్పక పై తెలిపిన సూచనలను పాటించి కుటుంబ భద్రతతో ఉండాలని ఇటువంటి భద్రతా అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని




తెలియజేశారు.డాక్టర్ డి.లలిత, రోడ్డు భద్రత అవగాహన సదస్సును వివరిస్తూ హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ గురించి తెలియజేశారు. ఒక వైరస్ శ్వాసకోశ అనారోగ్యానికి సాధారణ కారణం దీనిని 2001లో నెదర్లాండ్స్ శాస్త్రవేత్తలు పేర్కొనడం జరిగిందని తెలిపారు.ఈ వైరస్ ముఖ్యంగా పిల్లలు బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిన వ్యక్తులు 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలు సంక్రమణ నుండి సంక్రమణను అభివృద్ధి చేయడానికి చాలా అవకాశం ఉంది అని తెలియజేసారు. హెచ్ పి ఏం వి సోకిన వ్యక్తితో సన్నిహితంగా ఉండటం ద్వారా లేదా దానిపై ఉన్న వైరస్‌తో ఉన్న వస్తువులను లేదా వస్తువులను డోర్ హ్యాండిల్స్ బొమ్మలు ఫోన్‌లు మొదలైనవి తాకి ఆపై ముక్కు నోరు లేదా కళ్లను తాకడం వ్యాపిస్తుందని అన్నారు.ఈ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశురాములు, ఎస్ ఓ టు జిఎం జీవి.కోటిరెడ్డి, ఎజిఎం(ఎఫ్ అండ్ ఎ) కే.హనా సుమలత, డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఏరియా రక్షణ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్, ఏం మురళి, సీనియర్ పిఓ, నాగభూషణం ఎస్‌ఈ (ఐఈడి), జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో
# అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 24(తరంగాలు):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతి దగ్గర ప్రతి ఆఫీసులో జెండా ఎగరేసే కార్యక్రమాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని మాల మహానాడు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి తదనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కచ్చితంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కొన్నిచోట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయకుండా అంబేద్కర్ పేరుని యావత్ నవ






సమాజానికి తెలియకుండా కొంతమంది కుట్రలు చేస్తున్నారని గాంధీజీ ఫోటోని ఏర్పాటు చేస్తూ అంబేద్కర్ కి ఫోటో పెట్టకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రతి జెండా ఎగరవేసే కార్యక్రమం దగ్గర ఫోటో ఏర్పాటు చేసి అంబేద్కర్ ని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు దారా చిరంజీవి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి గణపతి జిల్లా ఉపాధ్యక్షులు పళ్ళంటి రమేష్ సింగరేణి రిటైర్డ్ జిఎం సెనగ వెంకటేశ్వర్లు మహిళా నాయకురాలు పప్పుల జయ తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్ష ధోరణిగా గ్రామాల విలీనం

-నామాల సత్యనారాయణ



**నర్సంపేట జనవరి 24 తరంగాలు:**
గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకోకుండానే నర్సంపేట మండలంలోని రాజ పల్లె గ్రామాన్ని నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేయడాన్ని గ్రామ ప్రజలంతా వ్యతిరేకిస్తున్నట్లు మాజీ సర్పంచ్ నామాల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన గ్రామసభలో సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో విలీనం చేసేముందు గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకుని విలీనం చేయాలని అది జరగలేదని ఆవేదన చెందారు. మున్సిపాలిటీలో విలీనం చేయడం వలన గ్రామ ప్రజలు తమ స్వయం ప్రతిపత్తిని కోల్పోయారని అన్నారు. మున్సిపాలిటీలో గ్రామాన్ని విలీనం చేయడం వలన ఇంటి పన్ను, తదితర పన్నులు లక్షల్లో వచ్చే అవకాశం ఉన్నందున మరియు గ్రామ ప్రజలకు ఎలాంటి చిన్న సర్టిఫికెట్ కావాల్సినా మున్సిపాలిటీకి వెళ్లాలి కావున వ్యవసాయ ఆధారిత ప్రజలు ఇబ్బంది పడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి కావున మున్సిపాలిటీలో రాజపల్లె గ్రామాన్ని విలీనం చేయొద్దని అధికారులకు సత్యనారాయణ విన్నవించారు.

## ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ లీగల్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అడ్వకేట్ అనుమాండ్ల రాజ్ కుమార్

-వరంగల్ జిల్లా లీగల్ సెల్ కమిటీని వేసిన అనుమాండ్ల రాజ్ కుమార్






**తరంగాలు జనవరి 24 చెన్నారావుపేట**
చెన్నారావుపేట మండలంలోనిఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఫెడరేషన్ లీగల్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా అడ్వకేట్ అనుమాండ్ల రాజకుమార్ జనవరి 24-1-2025: ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నేడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా లీగల్ సెల్ కమిటీ నియామకం జరిగింది. ఇట్టి కమిటీకి అడ్వకేట్ రాజ్ కుమార్ ను లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించగా ఉపాధ్యక్షుడిగా విక్రమ్ ప్రధాన కార్యదర్శిగా పొలాస శివకుమార్ ఆర్గనైజింగ్ సభ్యుడిగా బుక్యా రమేష్ లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. లీగల్ సెల్ జిల్లా కమిటీ సభ్యులందరూ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఏ కార్మికుడికైనా విధానపరమైన అన్యాయం జరిగినా లేదా లేబర్ కార్యాలయంలో లేదా ఇతర కార్యాలయాలలో వీరికి సంబంధించిన ప్రభుత్వ పనులు నిర్లక్ష్యం జరిగినట్లయితే ఈ ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ కార్మిక విభాగాన్ని సంప్రదించినట్లయితే పూర్తిస్థాయిలో మీకు న్యాయం చేసే వరకు ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ లీగల్ సెల్ మీకు సహకారంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ నరసింహ రాములు తెలంగాణ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మణికంఠ, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శరణ్య రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియ ఎంతో కీలకం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**జనవరి 24(తరంగాలు): మెదక్.**
శుక్రవారం, జిల్లాలోని హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో డాటా ఎంట్రీ కొనసాగుతోన్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పరిశీలన అభ్యంతరాల దరఖాస్తుల ఆన్లైన్ డేటా నమోదు తీరును జిల్లా కలెక్టర్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ సభల్లో వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, అర్హులకు ఈ సంక్షేమ పథకాలను అందించేందుకు గాను సదరు దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం ఎంతో కీలకమని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వివరాలను ఆన్లైన్ లో సంక్షిప్తం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు.అనంతరం స్థానిక డైట్ కాలేజీ లో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఏర్పాటును పరిశీలించారు.ఈ పరిశీలనలో ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్, తహసీల్దార్ సింధు రేణుక ,సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా గురుకుల పాఠశాలలు



**నర్సంపేట జనవరి 24 తరంగాలు:**
కెసిఆర్ పాలనలో గురుకులాలు మంచి విద్య భోజన వసతి అన్ని రకాల సౌకర్యాలతో వెలసిల్లాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది లోపే గురుకులాల పరిస్థితి కనీస వసతులు లేక అధ్వానంగా తయారయ్యాయని బి.ఆర్.ఎస్.వి డివిజన్ నాయకులు సదిరం వినయ్, పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంతులు ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గురుకుల పాఠశాలను బిఆర్ఎస్వి నాయకులు వినయ్ మరియు హేమంత్ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ పందుల సంచారంతో క్లాస్ రూమ్స్ పక్కనే డ్రైనేజీ దుర్వాసన తట్టుకోలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గురుకుల పాఠశాల పరిసర ప్రాంతాలు అధ్వానంగా మారాయని ఆరోపించారు. కనీసం పారిశుధ్యం గురించి పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని ఆవేదన చెందారు. క్లాస్ రూమ్స్ పక్కనే దుర్వాసనతో కూడిన వారికి కాలువలు ఉండడంతో విద్యార్థులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తద్వారా వారు ఇంటికి వెళ్లే పరిస్థితి వస్తుందని వారి చదువు ఎలా కొనసాగుతుందని అన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు, కలెక్టర్ సంక్షేమ అధికారులు స్పందించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రహరీ గోడ మరియు డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా ఉండేలా చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ వి నాయకులు ఎర్నం మధు, గోపగాని రాము, అబ్బనాపురం క్రాంతి, ఎస్.కె శుభానితో పాటు తదితరులు కోరారు.

# పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట జనవరి 24 తరంగాలు:**
మహిళపై దాడి జరిగి పోలీస్ స్టేషన్కు న్యాయం కోసం వెళ్లిన మహిళకు న్యాయం చేయకుండా దాడి చేసిన వారిని కనీసం అరెస్టు చేయకుండా ఏకపక్ష ధోరణితో వ్యవహరించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ శివరాత్రి వెంకటమ్మ స్వామి దంపతులపై శుక్రవారం జరిగిన దాడి పట్ల పెద్ది సుదర్శన్ రెడ్డి స్పందించారు. రోడ్డు వెడల్పులో భాగంగా మాజీ కౌన్సిలర్ ఇంటి గోడను కూల్చే ప్రయత్నం కాంగ్రెస్ నాయకులు చేయడం విడ్డూరమన్నారు అన్ని అనుమతులు ఉన్నా కాంగ్రెస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి దౌర్జన్యంగా దాడి చేసి గొడవకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. దాడి చేసిన ఘటనలు వీడియోలు ఉన్నా కూడా పోలీస్ స్టేషన్కు వెళ్లి సదరు మహిళ పోలీసులకు విన్నవించినా కూడా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పోలీస్ స్టేషన్కు వెళ్లిన సదరు మహిళపై దురుసుగా ప్రవర్తించి మాజీ కౌన్సిలర్ అయిన మహిళను అవమానపరిచే విధంగా ప్రవర్తించిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పెద్ది డిమాండ్ చేశారు దాడి జరిగిన తర్వాత పిటీషన్తో పోలీస్ స్టేషన్కు వెళ్తే శివరాత్రి స్వామి ఫ్యామిలీని బయట నిలబెట్టి స్టేషన్లోకి మొదట కాంగ్రెస్ వాళ్ళని పిలిపించి వారితో మంతనాలు జరిపినట్లు ఆధారాలు ఉన్నట్లు ఆరోపించారు కుట్రపూరితంగా జెసిపి డ్రైవర్తో ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించడం ఏంటని ప్రశ్నించారు. దాడి చేసిన వారిని వదిలేసి దెబ్బలు పడిన వారి పైన తిరిగి కేసు పెట్టడం నర్సంపేట పోలీసులకు మాత్రమే చెల్లుతుందని ఆయన ఆరోపించారు నర్సంపేటలో కాంగ్రెస్ వాళ్లకు ఒక న్యాయం ఇతరులకు సామాన్యులకు ఒక న్యాయమా అని పెద్ది ప్రశ్నించారు ప్రతి ఒక్క పోలీస్ అధికారికి ఫోన్ చేశానని ఏ ఒక్క పోలీస్ అధికారి ఫోన్ రిసీవ్ చేసుకోలేదన్నారు కాంగ్రెస్ నాయకులు పోలీసులు కలిసి నర్సంపేటలో కబ్జాలకు కమిషన్లకు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి వెంటనే బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలు కొండంత అండ

**-రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 24(తరంగాలు)**
దేశంలోని మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి కొండంత అండగా వున్నారని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కొత్తగూడెంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం కార్యాలయాన్ని శుక్రవారం పారంభించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య జిల్లా కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో పొదెం తోపాటు కొత్వాల పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృధే ధ్యేయంగా పాలనా సాగిస్తున్నదని అన్నారు.ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు చేస్తున్నదని కొత్వాల తెలిపారు.పొదెం వీరయ్యను సన్మానించిన కొత్వాల ఈ సందర్భంగా కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో మైనారిటీ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్,తోట దేవీప్రసన్న,నాగా సీతారాములు,నయీమ్ ఖురేషి,యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, మోతుకూరి ధర్మారావు, ఎస్ కె.చాంద్ పాషా, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము,ఉండేటి శాంతివర్ధన్,గౌస్ పాషా,కరీం పాషా,తదితరులు పాల్గొన్నారు.

# బాలికా విద్యతో సమాజాభివృద్ధి





**-సాధ్యపడుతుందని డి డబ్ల్యు ఓ హైమావతి.**

**జనవరి 24(తరంగాలు) మెదక్.**
శుక్రవారం తెలంగాణ సంఘీక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల మెదక్ జిల్లా లో మహిళా శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తి శాఖల సమన్వయంతో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరములు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆడపిల్లలు భారం కాదు.. భవితకు సోపానంలిఅన్నారు.బాలబాలికలను తల్లిదండ్రులు సమానత్వంతో చూడాలిలిజాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.భ్రూణ హత్యల నిర్మూలనకు పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించేందుకు పీసీపీఎన్డీటీ యాక్ట్ ఉందని, ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆడపిల్లకు మెరుగైన విద్యను అందించటం కోసం కేజీబీవీలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళా ఉపాధ్యాయులు కనిపెట్టుకొని ఉంటున్నారని, అదే విధంగా బాలికల రక్షణార్థం బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్, బాల్య వివాహాల నిషేధ చట్టం, వరకట్న నిషేధ చట్టం, గృహ హింస చట్టం ఉందని, ఒకవేళ ఎవరైనా ఈ చట్టాలను అతిక్రమిస్తే జామీను లేకుండా క్రిమినల్ కేసులు నమోదవుతాయని, పని ప్రదేశంలో మహిళలు లైగింక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పనిచేసే చోట మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జగదీశ్వర్, సి డి పి ఓ హేమభార్గవి , ఏ సి డి పి ఓ వెంకటరమణ , జి సి డి ఓ పి.జగదీశ్వరి , సి డబ్ల్యూ సి సభ్యులు సఖి కార్డినేటర్,భరోసా కార్డినేటర్, ప్లాన్ ఇండియా టీం. మహిళా సాధికారత టీం కోఆర్డినేటర్ సంతోషి. జండా స్పెషలిస్ట్ నాగమణి కవిత, రమేష్ సంతోష్ లక్ష్మణ్, స్కూల్ ప్రిన్సిపాల్ మరియు టీచర్స్ అండ్ విద్యార్థులు మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది.

# నమ్మి ఓటేస్తే నట్టేటా ముంచారు...

**అనంతగిరి - జనవరి 24(తరంగాలు)**
కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారని మండల పరిధిలోని యసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాకు చెందిన గుగులోతు సైది మీడియా ముందు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె


ప్రజా పాలన దరఖాస్తు రశీదు

దరఖాస్తు సంఖ్య: 144

వార్డు నం.: 05

తేది: 30/12/2023

ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం!

మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా వెలువరించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు లేకపోవడంతో ప్రభుత్వంపై స్థానిక కాంగ్రెస్ నాయకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదరికంలో నివసించేందుకు ఇల్లు లేక రేకుల షెడ్డులో రోజువారి కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక కాంగ్రెస్ నాయకులు కనికరించకపోవడం చాలా దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీపై వీరాభిమానిగా మా కుటుంబం గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమానికి నోచుకోకుండా అనేక అవమానాలకు గురయ్యామనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తనకి న్యాయం జరుగుతుందని గంపెడాశలతో ఎదురుచూసిన నిరాశే ఎదురైందని ఆమె వాపోయారు.ప్రజాపాలన దరఖాస్తులు తనకు ఇందిరమ్మ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకొని ఆన్లైన్లో వచ్చినప్పటికీ కొందరు కావాలని తనకు ఇల్లు మంజూరు కాకుండా చేశారన్నారు.పేదరికంలో రేకుల షెడ్డులో జీవనం గడుపుతున్న నాకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం

# టి వి ఏ సి జె ఎ సి దీక్షలు విరమణ



**జనవరి 24(తరంగాలు) మెదక్ .**
విద్యుత్ సంస్థలోఆర్టిసన్స్ ను ప్రభుత్వం లోకి కాన్వర్షన్ చెయ్యాలి లేకపోతే మళ్ళీ ఉద్యమ కార్యాచరణ తప్పదని మెదక్ జిల్లా ఆర్టిసన్స్ అధ్యక్షుడు బి. ఎన్. స్వామి డిమాండ్ చేశారు. ఆర్టిసన్స్ ను ప్రభుత్వ లోకి తీసుకుంటే ఆర్థిక భారం ప్రభుత్వం పై పడదాని తెలిపారు దీనిని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని ఆర్టిసన్స్ ను ప్రభుత్వం ఆర్టిసన్స్ ను నిర్లక్ష్యంగా చూస్తే ముందు ముందు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని డిమాండ్ చేసారు.ఇప్పటికి ప్రభుత్వం అప్పుల్లో వుందని మాకు తెలుసు ఐనా ఇప్పుడు వున్నా వేతనాలతో ప్రభుత్వం పై అదనపు ఆర్థిక భారం పడదని తెలియజేసారు. వెంటనే ఆర్టిసన్స్ ను ప్రభుత్వం రెగ్యులరైజ్ చెయ్యాలని మరోసారి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.మెదక్ జిల్లా కేంద్రంలోని ట్రన్స్కో ఎస్ సి కార్యాలయం ముందు గత ఐదు రోజుల నుండి ఆర్థిసన్స్ నిరాహార దీక్షలు నేటితో విరమణ చేశామన్నారు..ఈ సందర్భంగా అధ్యక్షుడు బి. ఎన్. స్వామి విలేఖరులతో మాట్లాడుతూ ఆర్టిసన్స్ ఒక్కే ఒక్క సంస్థ,ఒక్కే ఒక్క రూల్ చెయ్యాలి అని అదేవిధంగా స్టాడింగ్ ఆర్థర్ ను వెంటనే రద్దు చేయాలని అన్నారు ఈ సందర్భంగా ట్రాన్సకో జిల్లా ఎస్ ఈ , డీఈ దీక్ష శిబిరానికి వచ్చి నిరవధిక దీక్షకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్బంగా ట్రాన్సకో ఎస్ ఈ మీడియాతో మాట్లాడుతూ టి వి ఎ సి జె ఎ సి ఆర్టిసన్స్ నిరవధిక సమ్మె శాంతి యుతంగా విధులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సమ్మె చేస్తున్నారని తమ యొక్క భావాన్ని తెలియజేసారు. ఇలా శాంతి యుతంగా దీక్ష చేస్తే తమ డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు పరిచేలా డిపార్ట్మెంట్ తరుపున కృషి చేస్తామని చెప్పారు. ఆర్టిసన్స్ సిబ్బందికి ఎలాంటి అండ్డంకులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఆర్టిజన్స్ త్వరలోనే విధుల్లోకి రావాలని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షులు నేటితో దీక్షలు ముగిసాయని తెలియజేశారు. ఈ దీక్షలో మహేందర్ రెడ్డి, చంద్ర బన్నప్ప ,అశోక్ ,సురేష్, నాగరాజు ,మురళి ,రాజు రెడ్డి, రాజ్ కుమార్ ,మహేష్ ,అశోక్, రాజు, శ్రీనివాస్ ,రమేష్ ,కిషోర్, రాకేష్ ,రామకృష్ణ ,సోమ శేఖర్ పలువురు పాల్గొన్నారు.